హైదరాబాద్ వార్త

అభాగ్యులకు అందని వైద్యం!

ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో

అనాథ రోగులకు వైద్యమందక అవస్థలు

తోడు లేకుండా వచ్చే వారికి నరకమే

ఓపీ చిట్టి ఉంటెనే వైద్యం

పట్టించుకోని వైద్య సిబ్బంది

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త : ఏ తోడూ లేకుండా ఉస్మానియా, గాంధీ ఆస్పత్రికి వస్తే నరకమే. ఇక్కడ ఔట్‌పేషెంట్ల విభాగంలో ఓపీ చిట్టి రాయించుకున్నవారే రోగులు.. బెడ్ మీద పడుకున్న వారికే చికిత్స అన్న తీరుగా వైద్య సిబ్బందిగా వ్యవహరిస్తున్నారు. దిక్కు మొక్కు లేని అనాథలకు ఇక్కడ వైద్యం దొరకడం గగనమే. ఎక్కడి నుంచో వచ్చి ఆస్పత్రి ఆవరణలో చడీచప్పుడు లేకుండా ఆస్పత్రి ఆవరణలో పడిపోయే అభాగ్యులు ఎందరో ఉన్నారు. వైద్యం అందక ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ దిక్కులేకుండా పడి ఉన్న అనాథలు ఆస్పత్రి ఆవరణలో కన్పిస్తుంటారు. గుర్తు తెలియని కొందరు వృద్ధులు, యువకులు ఆస్పత్రికి వస్తే వారికి వైద్యం సరిగా అందటం లేదు. వారి వెంట అడిగే వారు ఎవరూ లేకపోవటంతో అభాగ్యులకు వైద్యం దొరకడం కష్టంగా మారింది. మతిస్థిమితం లేకనో, ఆరోగ్యం బాగలేకనో, వృద్ధులో ఇలా గుర్తు తెలియని ఒంటరి వారు ఎక్కడి నుంచో వచ్చి నగర రోడ్లపై సొమ్మసిల్లుతుం టారు. ఇలాంటి వారిని చూసి మానవత్వం ఉన్న కొందరు వ్యక్తులు 108 వాహనానికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తుంటారు. అభాగ్యుల ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా 108 సిబ్బంది వారిని నేరుగా ప్రభుత్వ ఆస్పత్రులైనా ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు తరలిస్తుంటారు. అక్కడ వదిలేసిన రోగులకు ఆస్పత్రి సిబ్బంది మొక్కుబడి వెంటనే స్ట్రెచర్ కానీ వీల్‌చైర్ కానీ తీసుకొచ్చి సిబ్బంది వారిని మెరుగైనా వైద్యానికి తరలిం చాలి. ఇలాంటి దాఖలాలు ప్రభుత్వ ఆస్పత్రిలో కనిపించవు. తమకు ఏం పట్ట నట్టుగా మనకు ఎందుకులే? అన్నట్టుగా ఆస్పత్రి అధికా రులు, సిబ్బంది వ్యవహరిస్తున్నా రని ఆస్ప త్రికి వచ్చే ప్రజలు ఆరోపిస్తు న్నారు. వీరికి అత్యవసర చికిత్స అవసరమైతే ఎవరైనా తోడుండాలని అంటారు. ఎవరూ లేకుంటే అడ్మిషన్ ఇవ్వరు. ఒక వేళ ఇచ్చినా ప్రాథమిక వైద్యం చేసి వదిలేస్తారు. ఆధార్ కార్డు ఉందా, వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలుస్తోంది. అడిగే వారు ఎవ్వరూ లేరనే ధీమాగా వారు వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఓపీ చిట్టి ఉంటెనే వైద్యం.. నిజానికి ఆరోగ్యం బాగ లేక నడవలేని పరి స్థితిలో ఉన్న రోగి ప్రభుత్వ ఆస్పత్రి లో కనిపి స్తే రేషన్ కార్డు ఉందా అని అడుగుతుంటారు. ఆస్పత్రికి వచ్చే అనాథలకు ఏమైనా శస్త్ర చికిత్స చేయాల్సి వస్తే అవి కచ్చితంగా ఉండాలి లేకుంటే శస్త్రచికిత్సలు చేయడం కుదరదని ఆస్పత్రి వర్గాలు బదులిస్తున్నాయి. ఒక వేళ అడ్మిషన్ దొరికినా అక్కడి వార్డు సిబ్బంది సరిగా ప ట్టించుకోరు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని తెలు స్తోంది. ఎక్కడి నుంచో వచ్చి వైద్యం కోసం పడి గాపులు కాస్తూ వైద్యం అందక దిక్కులేని చావులు చస్తున్నారు. కొన్ని సార్లు ఆస్పత్రి ఆవరణ లో చనిపోయిన అనాథల శవాలు తారాసపడు తుంటా యి. ఆస్పత్రిలో చనిపోయిన మృతదేహాలనూ ఆస్ప త్రి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఆరోగ్య పరిస్థితి బాగోలేక రోడ్ల పక్క న పడి ఉండే వారిని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గాంధీ, ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తుంటారు. ఇలాంటి వారి ని ప్రాథమిక వైద్యం మాత్రమే చేసి పంపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

గాంధీలో రోగి దుస్థితి

10న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌పై సమీక్షా సమావేశం

మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమవతి, రాధిక జైశ్వాల్‌లు

నాంపల్లి, జూన్ 3 ప్రభాతవార్త : మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు భవనంలో ఈ నెల 10న జరుగబోయే లోక్‌అదాలత్ విజయవంతం చేయడానికి మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికారసంస్థ ఛైర్మన్, సెషన్స్‌జడ్జి ప్రేమవతి నేతృత్వంలో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు యూనిట్, మనోరంజన్ కాంప్లెక్స్ యూనిట్, సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్ జ్యుడిషియల్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమవతి మాట్లాడుతూ పోలీసుశాఖ వారి సహకారంతో జ్యుడిషియల్ అధికారులు ఈసారి కూడా అధిక సంఖ్యలో కేసులు పూర్తయ్యేలా బాధ్యత వహించాలని, ప్రతీఒక్కరూ ఈ లోక్ అదాలత్ విజయానికి తమవంతు సంపూర్ణ కృషిచేయాలని కోరారు. ఎవరికైనా ఏవిధమైన సమస్యలు ఉన్నాయా అని ఆమె అడిగి తెలుసుకొని వాటికి పరిహారాలను తెలిపారు. సందేహాలను నివృత్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సాధ్యమైనంత వరకు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా చూడాలని, పెండెన్సీ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్యుడిషియల్ అధికారులందరూ వవారి వారి కోర్టు పరిధిలో ఉన్న పోలీసు వారితో సమావేశం ఏర్పాటుచేసి రాజీ చేసుకోదగిన కేసుల వివరాలను తెలుసుకొని, వాటిని ఈ జాతీయ లోక్‌అదాలత్ లో పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

ట్రావెల్ బస్సు ఢీకొని యువకుని మృతి

ప్రమాదంలో మృతి చెందిన మనోజ్‌కుమార్

ధర్నాచౌక్, జూన్ 3, ప్రభాతవార్త: ట్రావెల్ బస్సు ఢీకొనటంతో యువకుడు మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్.ఐ. శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం షామీర్‌పేట కు చెందిన ధార మనోజ్ కుమార్ (27) హైటెక్‌సిటీలోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసేవాడు. శనివారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో ఆఫీస్ నుండి తన ద్విచక్ర వాహనం పై ఇంటికి వచ్చే క్రమంలో ట్యాంక్‌బండ్‌పైనున్న వీరేశలింగం విగ్రహం వద్ద ఎదురుగా వస్తున్న ట్రావెల్ బస్సు మనోజ్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. తలకు బలంగా గాయాలు కావటంతో మనోజ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మనోజ్ తండ్రి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రావెల్ బస్సు డ్రైవర్ సయ్యద్ వసీమ్ పాషాపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకుని, విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చొరవ చూపాలని ప్రముఖ విద్యావేత్త, గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ శాంత అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లో గీతాంజలి హైస్కూల్‌లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా మాట్లాడారు. చంద్రకౌశిక్(10 పాయింట్లు), కిషోర్, దినేష్(9.8), గాయత్రి, శ్రేష్టలు ఉత్తీర్ణత సాధించారన్నారు. 41 సంవత్సరాల స్కూల్ చరిత్రలో రికార్డు సాధించారని, కాన్సెప్ట్ బెస్ట్ టీచింగ్, రెగ్యులర్ ఇంటరాక్టివ్ సెషన్‌లు, కమ్యునికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ, మూడవ తరగతి నుంచి పదవ తరగతికి మ్యాథ్స్, సైన్స్‌లో ఐఐటి ఫౌండేషన్ తమ ప్రత్యేకత అన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి నర్సరీ నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్‌లు కొనసాగుతున్నాయని అన్నారు. మదర్ హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్ర మంలో స్కూల్ చైర్మన్ పుష్పలత, కరస్పాండెంట్ ప్రకాశ్, రామ్‌నగర్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, అడిక్‌మెట్ డివిజన్ కార్యదర్శి సురేందర్, బిఆర్ఎస్ నేతలు శ్యామ్‌సుందర్, అస్లాం, నేతా శ్రీనివాస్, కొండపల్లి మాధవ్, రాజు, చారి, సునీల్ పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

మెదక్ మున్సిపాలిటీ, జూన్3 ప్రభాతవార్త: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌కు వివిధ విద్యారంగ సమస్యలకు సంబంధించిన వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీకి గురి చేస్తున్నారని, తక్షణమే ఇలాంటి చర్యలు చేపడుతున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ డిమాండ్ చేశారు.

పెరుగుతున్న ధ్వని, వాయు కాలుష్యం

నగరవాసికి నిద్ర మాయం.. వ్యాధుల ముప్పు

హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త : మిగతా అంశాల మాటెలా ఉన్నా ధ్వని కాలుస్యంలో మాత్రం హైదరా బాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడుతోంది. శబ్దకాలుష్యం ఎక్కువగా ఉండే నాలుగు ప్రధాన నగరాల తర్వాతి స్థానానికి చేరిపోయింది. రాత్రి వేళ నివసించే డీజే హోరు వాహనాల హారన్ల మోతలతో నగరవాసులకు కునుకు కరవుతోంది. జూబ్లీహిల్స్, పాత నగరంలో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఇక ట్రాఫికన సిగ్నళ్లు, రద్దీ ప్రాంతాల్లో హారన్ల మోతతో గుండెలు గుబిల్లుమంటున్నాయి. మితిమీరిన శబ్దాలతో తలనొప్పి, చికాకుతో పాటు ఇతర అనారోగ్య సమస్య లు ఉత్పన్నమవుతున్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు ఇతర రాష్ట్రాల్లో 'నో హాంకింగ్ క్యాంపెయిన్' నిర్వ హిస్తూ వాహనదారులపై చర్యలు తీసుకుంటుం డగా మన నగరంలో ఈ తరహా కార్యక్రమాల ఊసే లేదు. పెద్దగా శబ్దం చేసే హారన్లు వాడేవారిపై సైలెన్స ర్లు తొలగిస్తూ నడుపుతున్న అంశాల్లో అప్పుడపుపడు కేసులు నమోదు చేస్తున్నా పరిస్థితిలో మార్పు కనిపిం చడంలేదు. పిసిబి నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నివాస ప్రాంతాల్లో ఉదయం 55 డెసిబుల్స్, రాత్రి 45 డిసిబుల్ల కంటే శబ్ద తీవ్రత ఉండకూడదు. సున్నిత ప్రాంతాల్లో ఉదయం 50, రాత్రి 40 డెసిబుల్లకు మించకూడదు.మే నెలలో నాలుగు రోజుల డేటాను విశ్లేషించగా.. నివాస ప్రాంతంలో ఉదయం 64, రాత్రి వేళ 68 డెసిబుల్స్‌గా నమోదైంది. తార్నాకలో 63.2, రాత్రి56.2గా నమోదైంది. సున్నిత ప్రాంతాలైన జూ పార్కు వద్ద ఉదయం 51, రాత్రి 54.4గా నమోదైంది. గచ్చిబౌలిలో ఉదయం 63.2, రాత్రి 58.6గా నమోదైంది.

గాలిలో ధూళితో తీవ్ర ముప్పు..

జూపార్కు అంటే పచ్చదనంతో ఆహ్లాదంగా ఉంటుం దనుకుంటాం. చిత్రంగా.. నగరంలోనే వాయు కాలుష్యం అధికంగా ఉన్న రహంతంగా ఇది రికార్డుల కెక్కింది. అతి సూక్ష్మంగా ఉండే ధూళి తీరవత పరి మితికి మించి ఇక్కడ నమోదవుతోంది. సాధారణంగా ఇది 12 మైక్రో గ్రాముల్లోపు ఉండాలని, 35 మించి నమోదైతే అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవు తాయని నిపుణులు చెబుతున్నారు. మార్చిలో కాలుష్య నియంత్రణ మండలి నగరంలో 21 ప్రాంతాల్లో నమూ నాలు సేకరించగా జూ పార్కు ప్రాంతం అత్యధికంగా 69, బాలానగర్‌లో 42, ప్యారడైజ్33, చార్మినార్ 39, జీడిమెట్ల 40, సనత్‌నగర్ 41,పాశమైలారం 53.5, బొల్లారంలో 55, ఖైరతాబాద్ 44, కోకాపేట 46 మైక్రోగ్రాములుగా నమోదైంది. గాలిలో అతిసూక్ష్మ ధూళి కణాల (పిఎం 2.5) తీవ్రత పెరిగిందని సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ సైన్స్ అధ్య యనంలో వెల్లడైంది. వాహనాల పొగ, చెత్తను కాల్చ డం, నిర్మాణ పనులతో కాలుష్య ఉద్గారాలు వెలువడు తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి, వాయు నాణ్యత స్థాయి 0-50 మధ్య ఉండాలని సూచిస్తోంది. ఇది జూపార్కు వద్ద సగటున 230, పాశమైలారంలో 207గా నమోదుకావడం గమనార్హం. నిర్దేశిత ప్రమా ణాల ప్రకారం పిఎం 10 స్థాయిలో గాలిలో ఘనపు మీటర్‌కు 54 మైక్రో గ్రాముల్లోపు ఉండాలి. నగరంలో కొన్ని చోట్ల ఇది వందదా టింది. జూపార్కు వద్ద 169.5, పాశమైలారంలో 148, బొల్లారంలో 131.5, జీడిమెట్లలో 122.5, చార్మినార్ 125.5 మైక్రోగ్రాములుగా నమోదైంది.

అనర్థాలు ఇలా..

చప్పుడు మితిమీరితే గుండె కొట్టుకునే వేగం, రక్త పీడనం పెరుగుతుంది. 65 డెసిబుల్ల మీరితే గుండె జబ్బులు చెవుడు కూడా రావొచ్చు. అతి ధ్వని నిద్ర లేమి, తలనొప్పి అలసటతో పాటు మనిషిని మానసికంగా శారీరకంగా కుంగదీస్తుంది. గాలిలో అతిసూక్ష్మ ధూళి కణాల సగటు 40 మైక్రోగ్రాములు దాటితే ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నమయ్యే ముప్పుంది.

సిఎం కెసిఆర్ అన్నదాతలకు అగ్రపీఠం వేశారు

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

ఖానాపూర్ గ్రామంలో జరిగిన రైతు వేదిక కార్యక్రమానికి ర్యాలీగా వెళ్తున్న రైతులు, నాయకులు

నార్సింగి, జూన్ 3 ప్రభాతవార్త : తెలం గాణలో సీఎం కేసీఆర్ అన్నదాతల సంక్షేమాభి వృద్ధికి అగ్రపీఠం వేశారని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేం దర్‌గౌడ్, గండిపేట మం డల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మాలు పేర్కొన్నారు. శనివారం దశాబ్ది వేడుకలలో భాగంగా ఖానాపూర్ గ్రామంలో "రైతు వేదికొ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు 24.గంటలు ఉచిత కరెంటు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల సరఫరా, రైతు భీమా, రైతు బంధు, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పిం చడం జరుగుతుందన్నారు. ఇప్పుడు 24.గంటల పాటు కరెంటు ఇస్తున్నామన్నారు. మన మండలంలో రైతు బంధు కింద 1145.మంది లబ్దిదారులకు రూ.6.కోట్ల 55లక్షలు, రైతు భీమా కింద 13.మందికి 65.లక్షలు, 343.మందికి రూ.కోటి 51లక్షల ఋణమాఫీ, 52 మందికి వ్యవసాయ యాంత్రీకరణ కింద 2.లక్షల 61.వేలు, 56.పమందికి విత్తన రాయతీ కింద రూ.23.వేలు, రైతు వేధికకు రూ.లక్ష ఇవ్వడం జరిగిందన్నారు. దేశం లోపల రైతులు రేయింబవళ్లు కష్టపడి పంటలు పండిస్తుండడం వల్లనే ఆహార ధాన్యా లకు కొదువ లేకుండా ఉందన్నారు. రైతులు ఏ సమస్యను మా దృష్టికి తీసుకువచ్చినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మహేందర్‌గౌడ్, నర్సిహ్మాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల తహసీల్దార్ రాజశేఖర్, మణికొండ మున్సిపల్ కమీషనర్ పల్గుణ్ కుమార్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, హైదర్షాకోట్ సహకార సంఘం అధ్యక్షులు రాందాస్ ముదిరాజ్, మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు కాకుండా చూడడం దారుణం

అరుణోదయ సమాఖ్య అధ్యక్షుడు, ప్రముఖ గాయనీ విమలక్క

'కార్మిక భారత్' సంచికను ఆవిష్కరిస్తున్న విమలక్క, కాచం సత్యనారాయణగుప్త

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: ప్రభుత్వాలు కార్మిక చట్టాలనుఅమలు కాకుండా చూస్తున్నాయని అరుణోదయ సమాఖ్య అధ్యక్షుడు, ప్రముఖ గాయనీ విమలక్క విమర్శించారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత జాతీయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై రూపొందించిన 'కార్మిక భారత్' సంచిక ఆవిష్కరణ కార్యక్ర మం నిర్వాహక సంస్థ అధినేత, కార్మిక భారత్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త అధ్యక్షతన జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం విమలక్క మాట్లాడుతూ కార్మిక హక్కులను గుర్తు చేయడానికి ఈ సంచిక ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. కార్మికులు సాధించుకున్న పోరాటాలు, హక్కుల గురించి ఈ సంచికలో ప్రచురితం కావడం అభినందనీయమన్నారు. టిఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీద్ మాట్లాడుతఊూ కార్మికులోన్ల పోరాట స్ఫూర్తిని పెంపొందించేందుకు కార్మిక భారత్ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. కార్మికుల పక్షాన పోరాటడానికి ఈ సంచిక ఉపయోగపడుతుం దన్నారు. కార్మికులంతా తమ హక్కుల కోసం ఐక్య పోరాటాలు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సంతోష్‌కుమార్, సకినాల రవికుమార్, విశ్లేషకులు కొండపల్లి శ్రీనివాస్, కార్మిక భారత్ ఎడిటర్ పి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవటమే మన లక్ష్యం

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్

అనిల్‌కుమార్ యాదవ్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధర్నాచౌక్, జూన్3, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటమే మన ప్రధాన లక్ష్యమని, దీనికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ముషీరాబాద్‌లోని హెరిటేజ్ ఫంక్షన్ హా ల్ నందు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా ఎన్నికయిన అనిల్ కుమార్‌యాదవ్‌ను స్థానిక కాంగ్రెస్ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సభను ఉద్దేసించి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో అధిష్టానం తనపై కొత్త బాధ్యత పెట్టిందని, తనపై నమ్మకంతో ఏ బాధ్యత తనకు అప్పగించినా జెండా పట్టుకుని కార్యకర్తలాగా పనిచేస్తానని తెలిపారు. ఈసారి ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ ఈనెల 18న నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కాంపిటీషన్‌లో పాల్గొని బహుమ తులు అందుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఋషీ కేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కల్పనాయాదవ్, నాయకులు విడి కృష్ణ, గుర్రం శంకర్, పాశం అనిల్‌కుమార్‌యాదవ్, గుర్రం చంద్రకళ, అభిషేక్, జోయర్, సురేష్, సత్తులు, లింగం, శ్రీనన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు దేశానికే వెన్నెముక : మంత్రి తలసాని

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు రైతుల సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త: దేశానికే వెన్నెముకైన రైతును రాజు చేయాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం బోయిన్‌పల్లి మార్కెట్‌లో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశానికి అన్నంపెట్టే రైతన్న సంతోషంగా ఉండాలని, వారి గౌరవించాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కారం, వారి అభివృద్ధి కోసం రూప కల్పన చేసి అమలు చేస్తుందన్నారు. 2014 సంవత్సరాలకు ముందు రైతులు అనేక సమస్యలతో సతమతమైయ్యా రని, పంటలు సక్రమంగా పండకా గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నార న్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్య మంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయాలని, రైతులు సంతోషంగా ఉండాలని ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా, నూతన ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి కొరత లేకుండా చేసిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎకరానికి 10వేల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజే స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హారిక ఆనంద్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్, డైరెక్టర్‌లు బత్తుల నారాయణ, గిరిధర్, జేడి ఇప్తేకర్, బిఆర్ఎస్ నాయకులు నివేదిత తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి పక్కనే చెత్త కుప్పలు.. విపరీతమైన దుర్వాసన

ఫంజేషా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గోడను నిర్మించండి

పంజేషా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోడ కూలి పోయిన చిత్రం

చార్మినార్, జూన్ 3 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ పంజేషా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోడ కూలి పోయి చాలా రోజుల కావస్తున్న ఇంత వరకు తిరిగి అధికారులు నిర్మించలేదు. చార్మినార్ సమీపంలోని పంజేషా ప్రాంతంలో ఒకే చోట పం జేషా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒకటి,రెండుతో పాటు మోతీ గల్లీ హోమియా పతి ఆసుపత్రులు ఉన్నాయి. నిత్యం వందలాది మంది రోగులు మూడు ఆసుపత్రులకు వస్తుంటారు. కాగా పంజేషా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రక్కనే చెత్త చెదారాం ఉంది.ప్రతీ రోజు జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగానికి చెందిన సిబ్బంది ఆసుప త్రి గోడ వద్ద ఉన్న చెత్తను మిషన్‌తో తొలగించే సమయంలో మిషన్‌ను వాడుతుంటారు.కాగా నెల రోజుల క్రితం చెత్తను తొలగించే సమయం లో ఆసుపత్రికి ఉన్న గొడకు బాప్‌కాట్ మిషన్ తగలటంతో గోడ కూలి పోయింది.తిరిగి ఇంత వరకు అధికారులు గోడను తిరిగి నిర్మించలేదు.కాగా ప్రక్కనే చెత్త కుప్పలు నిల్వఉండటంతో విపరీత మైన దుర్గంధం వ్యాపిస్తోంది. ఆసుపత్రి లోపల వరకు చెత్త కుప్పల దుర్వాసన రావటంతో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఆసుపత్రి గోడను తిరిగి నిర్మించాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ అధికారులకు ఆసుపత్రి సిబ్బంది మొరపెట్టుకు న్నప్పటికి ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా జిహెచ్ ఎంసి అధికారులు వెంటనే స్పందించి పంజేషా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోడను తిరిగి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

తొమ్మిదేండ్లలో సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు తెలియజేసేందుకే దశాబ్ది ఉత్సవాలు

రాష్ట్ర వ్యవసాయ కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్‌రావు

మెదక్ అర్బన్/శివ్వంపేట, జూన్3 ప్రభాతవార్త: తెలంగాణకు ముందు, తెలంగాణ వచ్చిన తరువాత ఈ తొమ్మిదేండ్లలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ క్రమేపి వివిధ రంగాలలో సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట 20 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం. రఘునందన్‌రావు అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం శివ్వంపేట మండలం గోమారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు వ్యవసాయ దినోత్సవ కార్యక్రమంల

1వ వార్డు చిన్నతోకట్టలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : జంపప్రతాప్

అడ్డగుట్ట, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. 1వ వార్డు చిన్నతోకట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్నాంజనేయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆలయంలో పంచామృతాభిషేకంతో పాటు హోమం వంటి కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు టీ.ఎన్.మురారి, శేఖర్ యాదవ్, ముఖేశ్ యాదవ్, జగన్‌నాథ్, మెట్టు, అరుణ్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, కొండల్, కె.ఎస్.రెడ్డి, జక్కుల ఆయిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీతోనే తెలంగాణ వచ్చింది : బొల్లు కిషన్

జెబిఎస్ వద్ద సోనియా గాంధీకి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్,జూన్ 3 ప్రభాతవార్త: యూపిఏ మాజీ చైర్‌పర్సన్ సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్ (దేవుడు) ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నంది కంటి రవి, గజ్వేల్ భరత్, బాబురావ్, అడ్వకేట్ వినేయ్, తదితరులు పాల్గొన్నారు. సంజీవ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బట్టీ బస్తీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తా

సెంట్రల్ బట్టీలో పర్యటిస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

తిరుమలగిరి, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిసెంట్రల్ బస్తీలో మాజీ బోర్డు పా ్యరసాని శ్యామ్‌కుమార్ ఇంటింటికి పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో ప్రధానంగా డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యలు ఉన్నాయని బస్తీ వాసులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ ససందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీలో నెలకొన్న సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్,రాజా సింగ్, బిఆర్ఎస్ 7వ వార్డు ఉపాధ్యక్షులు యశ్వంత్ కుమార్, చిన్నా, శకుంతల, శ్యామ్ కుమార్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారులకు సన్మానం

ఉద్యమ కారులను సన్మానిస్తున్న గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్

బేగంబజార్.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం పోరాడిని ఉద్యమ కారులను బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ కారులను ఇంటికి వెళ్లి సన్మానించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ట్యాంకు బండ్ సమీపంలో త్వరలోనే అమర వీరుల స్థూపాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పర్యావరణాన్ని రక్షించేందుకు సైకిల్ తొక్కాలి

మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.తిరుపతిరావు

బైస్కిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ విసి తిరుపతిరావు

తార్నాక, జూన్ 3 ప్రభాతవార్త: ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని రక్షించుకునేందుకు సైకిల్ తొక్కాలని ఒ.యూ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.తిరుపతిరావు పేర్కొన్నారు. వరల్డ్ బైస్కిల్ డేను పురుస్కరించుకొని తార్నాక నాగార్జుననగర్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అసోసియేషన్ అధ్యక్షులు ప్రొ.తిరుపతిరావు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి, ఈసీ మెంబర్ సంధ్యారాణితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ సైకిల్ తొక్కడపై ప్రజల్లో అవగాణ కల్పించేందుకు ర్యాలి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం, పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి, ఈసి మెంబర్ సంధ్యారాణి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కోసం ఫిజికల్ యాక్టివిటీస్ ఉండాలని, సైకిల్ తొక్కేందుకు పిల్లలను ప్రొత్సహించాలని కోరారు. ఆర్‌బిఎల్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగ్య, గంగాలక్ష్మి, కృష్ణమాచారి, భాస్కర్‌తో పాటు పలువురు పిల్లల పేరెంట్స్ పాల్గొన్నారు.

హోమియో వైద్యుల సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి తదితరులు

నాచారం, జూన్ 3 ప్రభాతవార్త: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్(ఐఐహెచ్‌పి) తెలంగాణ రాష్ట్ర 3వ హోమియో వైధ్యుల సదస్సు ఈ నెల 25న రామంతాపూర్‌లోని విజయా ఇంద్ర ఇంపిరియా హాల్లో జరుగనుందని ఐఐహెచ్‌పి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ వైద్య సదస్సుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిద రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది హోమియో వైద్యులు పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వైద్య సదస్సులో హోమియో వైద్యానికి సంబందించిన విజ్ఞాన సదస్సులు, ప్రముఖ హోమియో వైద్యులకు సన్మానం, కొత్త సభ్యులకు సర్టిఫికెట్లను అందజేయడంతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. ఈ సదస్సుకు సంబందించిన బ్రోచర్‌ను శనివారం తెలంగాణ నీటి పారుదల శాఖ చైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలా చారి విడుధల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐఐహెచ్‌పి కార్యదర్శి డా.ఎమ్.ఎన్ రాజు, కన్వీనర్ సిఎంఈ డా. జి.చంద్రశేఖర్ రావు, లేడీస్ రిప్రజెంటీవ్ డా. వి.పద్మజా రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి

బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ డిమాండ్

సైఫాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: ఇంజనీరింగ్, పిజి, ఎంబిఎ, ఎసిఎ తదితర వృత్తి విద్య కోర్సులు చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ఫీజులు చెల్లించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పది వేల ర్యాంకు లోపు విద్యార్థులకు మాత్రమే ఫీజులు చెల్లిస్తామన్న నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయాలని, పై కోర్సులు చదువుతున్న విద్యార్థులందరికి ఏలాంటి షరుతులేకుండా ఫీజులు చెల్లించాలని కోరారు. గతంలో ప్రభుత్వం ర్యాంకులతో సంబంధం లేకుం డా ఫీజులు చెల్లించిందని, ఆ పద్ధతిని కొనసాగించి విద్యార్థులు విద్యను అభ్యసించేలా చూడాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు 20 వేల రూపాయలు చెల్లించాలని కోరారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సబ్సిడి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 5 లక్షల 77 వేల మంది బిసిలకు తక్షణమే రుణాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై సిఎం కెసిఆర్ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు తగు నిర్ణయిం తీసుకుని బిసిలకు న్యాయం చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని జిల్లపల్లి అంజి హెచ్చరించారు.

కడక్‌పుర పాఠశాలకు గేట్లను తక్షణమే ఓపెన్ చేయాలి : క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి కడక్‌పురా ఫైజాన్ పాఠశాలకు వెళ్లే దారిని వెంటనే ఏర్పాటు చేయాలని మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ డిమాండ్ చేశారు. శనివారం 1వ వార్డు కడక్‌పుర బస్తీ వాసులతో ఏర్పాటు చేసిన మొహల్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫైజాన్ స్కూల్‌కు వెళ్లే దారి కోసం 2003లో ఆర్మీ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి నేటికి అనుమతించకపోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హారీఫ్,మొహిన్, సయ్యద్ షిరాజ్, అమీర్, సులేమాన్,విజయ్, ముక్తర్, చోటూ, మొని తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు హెల్త్‌కారులు జారీ చేయాలి : ముజీబ్‌హుస్సేనీ

ర్యాలీలో పాల్గొన్న టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, జూన్ 3 ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున్న ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా బయలు దేరి అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో గత తొమ్మిది సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని వివరించేందుకుగాను దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం సంతోషదాయక మన్నారు. వేతన బకాయిలు,పి ఆర్.సి కమిటిని ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, జిల్లా కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,బాలరాజ్, కె.శ్రీనివాస్,ఖాలీద్ అహ్మద్, వైదిక్‌శాస్త్రి,శంకర్,శ్రీధర్, కుత్బీద్దీదున్,ముకీం,దేవేందర్, రజ్వీ,కృష్ణ,వెంకట్,ప్రభాకర్ జిల్లా వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గానసభలో 'కవి సమ్మేళనం'

కవులను సత్కరిస్తున్న కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన రాష్ట్రమంతటా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది సంబరాలు ఆరంభం సందర్భంగా 'కవిసమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ప్రముఖ కవులు పెద్దూరి వెంకటదాసు, రఘుశ్రీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబల్ల జనార్దన్,సాహితీవేత్త చిక్కారామదాసు, రఘువీర్ ప్రతాప్, ప్రదీప్, మిద్దే సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అవతరణ అంశంపై కవులు నిర్వహించిన కవిసమ్మేళనం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కవిసమ్మేళనంలో పాల్గొన్న వారందరిని కళావిఎస్.జనార్దనమూర్తి సత్కరించి అభినందించి ప్రసంగించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో గానసభ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో ఉద్యమంలో కవుల పాత్రను గుర్తించి కవిసమ్మేళనం నిర్వహించామన్నారు. తెలుగువారంతా ఒక్కటిగా దేశ ప్రగతికి దోహదం చేయాలన్నారు. కవులు ఇంతమంది పాల్గొనడం ఆనందంగా ఉందని, గ్రంథావిష్కరణకు సహకరిస్తామన్నారు.

త్యాగరాజస్వామి కీర్తనలు గోష్ఠిగానం

మృదంగ విద్వాంసులు యెల్లా వెంకటేశ్వరరావుకు సత్కారం

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: ప్రముఖ శాస్త్రీయ సంగీత సంస్థ రామానుజ కళా సాంస్కృతతిక నైపుణ్యాభివృద్ధి సంస్థ స్థాపకుడు అనీల్‌కుమార్ నిర్వహణలో శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి జయంతిని పురస్కరించుకుని ఆయన విరచిత పంచరత్న కీర్తనలు గోష్ఠిగానం హృద్యంగా జరిగింది. శాస్త్రీయ సంగీత గాయకులు డాక్టర్ వైద్యనాధన్ నిర్వహణలో గోష్ఠిగానం జరగగా విఖ్యాత మృదంగ విద్వాంసులు డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు శిష్యులు డాక్టర్ డిఎస్ఆర్.మూర్తి బృందం మృదంగ లయ విన్యాసం, హేమ బృందం వీణావాదనం శ్రోతలను పులకితలు చేసాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సివిల్ సర్వీసెస్ విశ్రాంత ఉన్నతాధికారి చక్రవర్తి, సంగీత విదూషి డాక్టర్ హరిప్రియ పాల్గొని యెల్లా వెంకటేశ్వరరావును సత్కరించి ప్రసంగించారు. ఎల్లలు దాటిన మృదంగ విన్యాస ప్రావీణుడు యెల్లా వెంకటేశ్వరరావు అని కొనియాడారు. విజ్ఞానసమితి అధ్యక్షుడు సూరి వెంకటేశ్వర్లు, కాసాగరం అధ్యక్షుడు నారాయణ్ పాల్గొన్నారు.

అంతరించిపోతున్న మేరు కులవృత్తిని ఆదుకోవాలి

బిసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్య

తెలంగాణ మేరు రిజిస్టర్డ్ సంఘాల ఐక్యవేదిక జేఏసీ ధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, జూన్ 3, ప్రభాతవార్త: అంతరించిపోతున్న మేరు కులవృత్తిని ప్రభుత్వం ఆదుకుని ప్రోత్సహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ మేరు రిజిస్టర్డ్ సంఘాల ఐక్యవేదిక జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ మునిగాల రాము ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కుట్టుపని మీద ఆధారపడి జీవించే మేరు కులస్థులు అన్నిరంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. మేరు కులవృత్తిదారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, మేరు కులవృత్తిదారులు చేసే న్యాయపోరాటానికి తన మద్దతు ఉంటుందని తెలిపారు. ఛైర్మన్ మునిగాల రాము మాట్లాడుతూ మేరు కుల వృత్తిదారులకు మేరు బందు ద్వారా ఆర్థిక సాయం అందించాలని, కుట్టుపనిపై ఆధారపడి బతుకుతున్న మేరు కులస్థులలో 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ మేరు కుల వృత్తి యువతను ఆదుకునే విధంగా అన్ని జిల్లా పట్టణ కేంద్రాలలో 5000 కుట్టు మిషన్‌లతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు ఏర్పాటుచేసి, ప్రభుత్వ బట్టల స్టిచ్చింగ్ టెండర్లు మేరు కులస్థులకే కేటాయించాలని కోరారు. మహిళలకు నిఫ్ట్ ద్వారా బోటిక్ ట్రైనింగ్ ఇచ్చి సబ్సిడీ లోన్స్ ద్వారా షాపులు పెట్టుకునేందుకు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ వ్యవస్థాపకులు సంఘ వెంకట్రాజం, మునిగాల రమేష్‌లు మాట్లాడుతూ కొన్ని కుల వృత్తులకే పరిమితమైన ఐదు లక్షల ఇన్సూరెన్స్ మేరు కుల వృత్తిదారులకు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న మేరు ఫెడరేషన్ లేదా కార్పోరేషన్ ఏర్పాటుచేసి నిధులు కేటాయించి, మేరు కులవృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మేరు కులవృత్తిదారుల టైలరింగ్ షాపులకు కూడా ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, మేరు కులాన్ని కూడా గుర్తించి ఎంఎల్‌సీ, ఎంఎల్‌ఏ, ఎంపీ మరియు వివిధ నామినేటెడ్ పోస్టులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్విన్‌సిటీస్ ఛైర్మన్ సింగు విష్ణు, వైస్ ఛైర్మన్ మేడిగ సంతోష్‌కుమార్, నోముల శాంతికుమార్, కొలకం శ్రీనివాస్, శ్యాంప్రసాద్, కొత్త నరసింహస్వామి, యుగేందర్, రాజు, ప్రకాష్, అరుణ్‌కుమార్, కీర్తి జయంత్ కుమార్, బోలకొండ రవితేజ, రాయబారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ

చార్మినార్, జూన్ 3 ప్రభాతవార్త : మైనార్టీలు అన్ని రంగాలలోను మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీక్ అన్సారీ అన్నారు. పాతబస్తీ మొగల్‌పురలోని జామైతుల్ మోమినాథ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీల విద్యార్థుల కోసం రెసిడెన్సియల్ పాఠశాలలను నెల కొల్పాందని తెలిపారు.మైనార్టీలు విద్యా పరంగా అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.హఫీజ్ మౌలానా మహ్మద్ ముజాఫర్ హుస్సేన్ ఖాన్ బందీ నవాజ్,న్యాయవాది వహీద్ అహ్మద్, జామైతుల్ మోమినాథ్ ప్రిన్సిపాల్ ముఫ్తీయా హఫీజ్ రిజ్వానా జరీనా,డాక్టర్.ముఫ్తీ హఫీజ్ మహ్మద్ మస్తాన్ అలీ ఖాద్రి, డాక్టర్.ముఫ్తీ హఫీజ్ మహ్మద్ సాబేర్ పాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

30 లక్షలతో పార్కు సుందరీకరణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పోరేటర్

అధికారులు, ప్రజలతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమ్‌నగర్ లోగల సునర్ భౌలిలో 30 లక్షల రూపాయలతో నూతనంగా పార్కులో సుందరీకరణ పనులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ్‌నగర్ ప్రజల సౌకర్యార్థంఆహ్లా దకరమైన వాతావరణ అందించడానికి, పచ్చని పరిసరాలతో పార్కును ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం ఆయన పటేల్‌నగర్‌లోని రాజయ్య గల్లీలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఆయన పరిశీలించారు. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే అంబర్‌పేట డివిజన్‌లో ఒక పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు ప్రేమ్‌నగర్‌లోని సునర్‌భౌలిలోని 30 లక్షలతో పార్కును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం విశ్వేశ్వర్‌రావు, మేనేజర్ యాదగిరిరెడ్డి, ఎఇ మజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరసింహ, రమేష్, దుర్గా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాఫర్ పాల్గొన్నారు.

లాల్‌దర్వాజ శ్రీ సింహవాహినీ ఆలయ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం : మంత్రి తలసాని

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన లాల్ దర్వాజ శ్రీ సింహ వాహినీ దేవాలయం కమిటి ప్రతినిధులు

చార్మినార్, జూన్ 3 ప్రభాతవార్త : ఎంతో చరిత్ర కలిగిన లాల్ దర్వాజ శ్రీ సింహ వాహినీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.పాతబస్తీ లాల్‌దర్వాజ శ్రీ సింహవాహినీ దేవాలయం కమిటి నూతన కార్యవర్గ సభ్యులు శనివారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి,విస్తరణ పనులు కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని తెలిపారు.త్వరలో ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నపట్లు ఆయన తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో లాల్‌దర్వాజ శ్రీ సింహ వాహినీ ఆలయ కమిటి చైర్మన్ రాజేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మారుతిరావు,కోశాధికారి సురేందర్ ముదిరాజ్,అరవింద్ కుమార్ గౌడ్,కె.వెంకటేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ రద్దీని అరికట్టడంలో పోలీసుల నిర్లక్ష్యం

సాయినాథపురం వెళ్లే దారిలో ట్రాఫిక్ జామ్

కుషాయిగూడ, జూన్ 3 ప్రభాతవార్త : కుషాయిగూడ మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాక్టర్ ఏఎస్‌రావు నగర్ కాప్రా ఈసీఐఎల్ చర్లపల్లి సైనిక్‌పురి జమ్మిగడ్డ చక్రిపురం ప్రాంతాలలో నిత్యం వేల సంఖ్యలో తిరుగుతున్న వాహనాల నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు అరికట్టే ప్రయత్నంలో ఆయా స్థావరాలలో ఏర్పాటు చేయాల్సిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌లను ఏర్పాటు చేయకుండా కేవలం మొక్కుబడిగా విడుదల నిర్వహణ చేస్తున్న కారణంగా ట్రాఫిక్ సమస్య నిత్యం చోటు చేసుకుంటుందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ పరిధిలోని సాయినాథపురం వెళ్లే చౌరస్తాలో క్రోమ ట్రెండ్జ్ షోరూం వద్ద ప్రతినిత్యం కానిస్టేబుళ్లు సాయంత్రం 6 గంటల వరకే ఉంటూ మొక్కుబడి విధులు నిర్వహిస్తూ వెళ్లిపోవడంతో ఏడు గంటల నుండి 9గంటల వరకు అడ్డు అదుపు లేకుండా చౌరస్తా నుండి వచ్చే నాలుగు వైపులా వాహనాలు ఇష్టానుసారంగా దూసుకెళ్లడంతో ట్రాఫిక్ గంటల తరబడి స్తంభించడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంత కావని స్థానికులు అవస్థలు పడుతున్నారు. వ్యక్తిగత వసూళ్లపై ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ పోలీసులకు లేవని అనడానికి ఈ ట్రాఫిక్ సమస్య నియంత్రించకపోవడమే నిదర్శనమని ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య ఉద్భవించే ఏడు నుంచి తొమ్మిది గంటల ప్రాంతంలో ఉండవలసిన ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర రెవెన్యూ పై దృష్టి సారిస్తూ ఏఎస్ రావు నగర్ సాయినాథపురం వెళ్లే రోడ్డు వద్ద తోపాటు కాప్రా చౌరస్తా నుండి పాత మున్సిపల్ కు వెళ్లే రహదారిలో పోలీసులను పెట్టకుండా అర కిలోమీటర్ పాటు భారీ కేడ్లను అమర్చి చేతులు దులుపుకోవడం ఎందుకు నిదర్శనం. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాంతంలో ముందుగా కానిస్టేబుల్ డ్రంకన్ కేసులో ఉన్నవారికి వీడియో తీయకుండా ఈ కేసులో ఇరికించకుండా ఉండడానికి ముడుపులు ఆశ చూపుతూ కేసు నుండి బయటపడే లాలూచీ మార్గం చూపుతున్నారనేది ఆరోపణ. కానిస్టేబుల్ కి అంతో ఇంతో ఇస్తే పొమ్మనడం లేదంటే డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇరికించడం జరుగుతున్నాయని అనేకమంది బాధితులు ఆరోపిస్తున్నారు. అనేక ఈసీఐఎల్ సైనిక్పురి చౌరస్తాలను మినహాయిస్తే అనేక ట్రాఫిక్ రద్దీ చౌరస్తాలలో ఎక్కడ ట్రాఫిక్ కానిస్టేబుళ్లు కనిపించక పోవడం వీరి విధి నిర్వహణ చిత్తశుద్ధి లోపానికి తారకానం అని వారు ఆరోపిస్తున్నారు. కిందిస్థాయి పోలీసులను అనుసరిస్తున్న విధి

కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం కోటి 20లక్షలు మంజూరు: మంత్రి తలసాని

జ్ఞాన్‌బాగ్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రితలసాని శ్రీనివాస్‌యాదవ్,ఈచిత్రంలో బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్వ్యాస్

గోషామహాల్, జూన్ 3ప్రభాతవార్త: గోషామహాల్ నియోజకవర్గం పరిధిలోని జ్ఞాన్‌బాగ్ కాలనీలో నూతనంగా కమ్యూనిటి హాల్ నిర్మాణం చేపట్టం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానికుల విన్నపం మేరకు నూతన కమ్యూనిటిహాల్ నిర్మాణం కోసం కోటి 20లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి తలసాని ప్రకటిం చారు. ఈకార్యక్రమంలో జోనల్ కమీషనర్ రవికిరణ్, గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్వ్యాస్(బిలాల్), మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్,బేగంబజార్ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజవ్యాస్,బిఆర్ఎస్ నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా సమస్యలు పరిష్కారం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

అల్వాల్, జూన్ 3 ప్రభాతవార్త: ప్రజా అవసరాలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం జరుగుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శనివారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ రాజీవ్ గృహకల్ప వద్ద 49లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజా దర్బార్‌లో ఇచ్చిన హామీ మేరకు మంచినీటి పైపు లైన్లు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నేరవేర్చడం జరుగుతుందని మైనంపల్లి స్పష్టం చేశారు. రాజీవ్ గృహకల్ప వాసులు సమస్యలు అన్నింటిని దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్,ఎసిపి వెంకట్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సీతారామ్ బిఆర్ఎస్ నేతలు శ్రీశైలం, మల్లిఖార్జున్, వెంకటేష్ యాదవ్, శోభన్, సంజీవ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యానికి నిప్పుపెట్టి రాజీవ్ రహదారిపై రైతుల బైటాయింపు

బెజ్జంకి, జూన్ 3, ప్రభాతవార్త : కోతల పేరుతో రైస్ మిల్లర్లు అందినకాడికి దోచుకుంటున్నారని మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామ శివారులో గల రాజీవ్ రహదారిపై ధాన్యానికి నిప్పుపెట్టి బైటాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో జాప్యం వలన అలస్యంమవడంతో ఇదే అదునుగా రైస్ మిల్లర్లు కోతలు విధిస్తూ రైతుల పొట్టకొడుతున్నారని 43 కిలోలలకు పైగా తూకం వేస్తేనే ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటామని లేదంటే 15 నుంచి 20 బస్తాల వరకు కోతలు విధిస్తామని అందుకు ఒప్పుకుంటేనే రైతుల ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని లేదంటే రవాణా నిలిపివేయాలని అంక్షలు విధిస్తున్నారని రైతులు తెలిపారు. యాసంగి కాలంలో వరి నాట్లు వేసినప్పటి నుంచి మొగ పురుగు, మెడ విరుపు వంటి ఎన్నో అంతరాయాలను ఎదుర్కొని మిగిలిన కాస్తా పంటనైనా కాపాడుకుందామనుకుంటే అకాల వర్షంతో అపార నష్టమే మిగిలిందని రైతులు తెలిపారు. అ మిగిలిన పంటను ఇప్పుడు కోతల పేరుతో రైస్ మిల్లర్లు దోచుకుంటుంటే ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదంటున్నారు.రైతులు అందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రవీణ్‌రాజు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యల పరిష్కరించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది

మిరుదొడ్డి, జూన్ 3, ప్రభాతవార్త : రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మిరుదొడ్డి ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ అన్నారు. ప్రత్యేక రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఎపిలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉచితంగా 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాలను సిఎం అందిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, తుమ్మల బాల్‌రాజు, సుతారి నర్సింలు, రాములు,రాజిరెడ్డి, షుగ్రీవ తదితరులు మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు అల్వాల,పెద్దచెప్యాల, వీరారెడ్డిపల్లి, జంగాపల్లి, అల్మాజీపూర్, భూంపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ఎంపిపి గజ్జల సాయిలు, జడ్పీటిసి సుకూరి లక్ష్మీ లింగం, మండల వ్యవసాయ అధికారి మల్లేశం, ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. అయా కార్యక్రమాలలో డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, వైస్ ఎంపిపి పోలీసు రాజులు, ఎఎ ంసి వైస్ చైర్మన్ మల్లేశం, ఎంపిటిసి ధర్మారం లక్ష్మీ, నాయకులు ధర్మారం కుమార్, గొట్టం రాధాకృష్ణ, సాన యాదగిరి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాష్ట్రం చరిత్రలో బాగుపడలేదు

దేశంలో వివిధ రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాల వైపు చూపు

గుమ్మడిదల, జూన్ 3, ప్రభాతవార్త: ఎద్దేర్చిన వ్యవసాయం రైతేడ్చిన దేశంలో రాష్ట్రం ఎక్కడ మనుగడ సాధించలేదని, వివిధ రాష్ట్రాలతో పాటు దేశం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాల వైపు చూస్తున్నారని పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో అత్యాధునిక పరికరాలతో రైతులు కూరగాయ పంటలు, వ్యవసాయ పంటలు పండించడంలో గుమ్మడిదల రైతులతోనే సాధ్యపడుతుందని అభినందించారు. గుమ్మడిదల మండల కేంద్రంతో పాటు కానుకుంట క్లస్టర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేధిక వద్ద ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాలల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. సుమారు 1200 మంది

ఆత్మబలిదానాలతో కూడిన తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో నాడున్న అభివృద్ధికి నేడు చేసిన అభివృద్ధి మార్పును ప్రజలు పరిశీలించుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతు బీమా, రైతుబంధు, ఉచిత విద్యుత్, వృద్దాప్య పింఛన్లు, కేసీఆర్ కిట్, విద్యా వైద్యం ఒకేసారి 111 హాస్టల్ సౌకర్యం, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్‌తో పాటు వివిధ మరెన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి గడపగడపకు అన్యాయాన్ని గుర్తు చేశారు. ఎన్నో

ప్రభుత్వాలు వచ్చిపోయి నప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ సారథ్యంలో చిన్న మండలాలు, చిన్న పంచాయతీలతో పాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ జిల్లా అధికారి శ్రీనివాస్ రావు, శతాబ్ది ఉత్సవాల ప్రత్యేక జిల్లా అధికారిరుణ్‌కుమార్, పటాన్‌చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ ఆత్మ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్, ఎంపిపి సిద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటిసి కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న బెల్లపు దుర్గారావు తదితరులు

డబుల్ బెడ్ రూములు ఎక్కడ

డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

అల్వాల్, జూన్ 3 ప్రభాతవార్త: ప్రభుత్వ పెద్దలు ఇంద్ర భవనాలు కుట్టుకుంటూ పేదలకు ఇచ్చిన హామీలను మాత్రం గాలికి వదిలేశారని మెడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. శనివారం కౌకూర్ చౌరస్తాలో డబుల్ బెడ్ రూములు నియోజకవర్గంలో ఒక్కటి ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ దీక్ష చేపట్టడం జరిగింది. దీక్షకు ముఖ్య అతిథిగా నందికంటి విచ్చేసి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూము ఇళ్ళు నిర్మాణానికి ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవని పేర్కొన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ళు గడిచినా పేదింటి ఇంటి కలను కలగానే మిగిల్చారని విమర్శించారు. ఇళ్ళు నిర్మాణంపై తక్షణం స్పందించకుంటే పార్టీ పరంగా పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నిమ్మ అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి, కృష్ణగౌడ్, పవన్ కుమార్, శ్రీనివాస్ రాజు, సత్యనారాయణ, వీనస్ మేరి, పద్మ, సుభాషిణి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి : రామక్రిష్ణ

1వ వార్డు నేతాజీ నగర్‌లో ఓపెన్ నాలా పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

అడ్డగుట్ట, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పలు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. శనివారం 1వ వార్డులోని నేతాజీ నగర్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ నాలా స్లాబ్ పనులను ఆయన ప్రారంభించారు. వివిధ ప్రాంతాల్లో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పరశరాం, శ్రీరాములు, క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.

చిన్న పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలి

పెద్దశంకరంపేట, జూన్3 ప్రభాతవార్త: బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దశంకరంపేటలోని పూసల గల్లి అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో శనివారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ

జిల్లాలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

రైతును రాజును చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/బెజ్జంకి/కొమురవెల్లి/నంగునూర్/తొగుట/చిన్నకోడూరు, జూన్ 3, ప్రభాతవార్త : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం రైతు దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేశారు. రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి 9 యేండ్లలో వ్యవసాయం, ఉద్యానవన రంగాలల్లో సాధించిన ప్రగతిని ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. . జిల్లాలోని మర్కుక్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ పాల్గొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఎఎంసి చైర్మన్ మచ్చ విజతవేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. అలాగే కుకునూర్‌పల్లి మండలం మేదినీపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంఐడిసి రాష్ట్ర చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మలు పాల్గొని మాట్లాడారు. కొమురవెల్లి మండలంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు.

బెజ్జంకిలో.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దాచారం, పెరుకబండ, గాగిళ్లాపూర్, బేగంపేట, కళ్లేపల్లి గ్రామాలలోని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేసి బతుకమ్మ, బోనాలతో మహిళా రైతులు ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, చెలుకల సబిత, కచ్చు రాజయ్య, సంతోష్, అంజయ్య, రేణుకాశ్రీ, మౌనిక, తేజస్వీ, శ్వేత, సాయి, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

తొగుటలో.. రైతు హితమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో అయన పాల్గొని మాట్లాడారు. బీడు వారిన పంట పొలాలను పచ్చని పంట పొలాలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సాగు నీరు, విద్యుత్ గోల పూర్తిగా తీరిపోయిందన్నారు. రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. దుబ్బాక ఏడీఏ శ్యామ్ సుందర్ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సందేశాన్ని వివరించారు. అంతకు ముందు అందంగా అలంకరించిన ఎడ్ల బండి, ట్రాక్టర్‌ల ర్యాలీతో డప్పు చప్పుళ్లతో భారీగా సభా వేదికకు చేరుకున్నారు. తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు నర్సింలు, జీడిపల్లి రాంరెడ్డి, వెంకటేశం, మల్లారెడ్డి, మోహన్, లీలాదేవి, జ్యోతి, నర్సింలు,రజిత, మంజుల, కనకయ్య, స్వామిగౌడ్, సురేష్‌గౌడ్, నవీన్‌కుమార్, సంతోష్, పర్శరాములు, రాములు, మల్లేశం, మల్లారెడ్డి, శ్రీశైలం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో.. రైతు సంక్షేమ పథకాలు దేశానికే అదర్శవంతంగా నిలుస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ రైతు వేదికలో తెలంగాణ రైతు దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతుల కళ్ళల్లో అనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఉత్తమ రైతులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళరవిగౌడ్, లింగమూర్తి, సంతోషి, విక్రమాదిత్య, దుర్గారెడ్డి, లక్ష్మీ యాదవరెడ్డి, సాయన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

నంగునూరులో.. దేశానికే అదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఎంపిపి జాప అరుణాదేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని అంక్షాపూర్, నంగునూర్, గట్లమల్యాల, ఖాతా గ్రామాలలో ఘనంగా రైతు దినోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రంగానాయకసాగర్ ద్వారా సాగునీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం రైతు వేదికల వద్ద రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అయా కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు,నాయకులు, కూతురు రాజిరెడ్డి, అజిత్, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, శనిగరం బాబు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, పుప్పాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో.. మండల పరిధిలోని అయా గ్రామాల్లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కొమురవెల్లి పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేస్తున్న ఘతన సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client is intending to purchase and get the registered sale deed from **1. Talla Vani Devi** W/o. Late Talla Satyanarayana Vara Prasad Aged: 62 Years **2. Talla Mohana Raghavendra Kumar** S/o. Late Talla Satyanarayana Vara Prasad Aged: 42 Years and **3. Yedavalli Jaya Kalyani** D/o. Late Talla Satyanarayana Vara Prasad Aged: 44 Years R/o. # 5-55-2, 4/18, Bordipeta, Fourth Line, Ward-27, Guntur West, Gunter, A.P. in respect of their inherited property from Talla Satyanarayana Vara Prasad i.e., All that Peace and Parcel of Open Land of Plot Bearing No.19, in Survey No.186,189,192 and 195, admeasuring 189 Square Yards equivalent to 158.02 Square Meters Situated at Brundavan Enclave, Jalpally, Village, Saroornagar Mandal, Jalpally Gram Panchayat, Ranga Reddy District and bounded by: North: Plot No.18, South : Plot No.20, East: Plot No.14 and West: 30 Wide Road. If any Individual or Persons, Banks, Institutions, Government Authority etc. having any kind of claim, right, title and interest in the above said property may contact the undersigned with all relevant original documents within Seven (7) days from the Date of publication of this Notice, failing which the transactions will be completed as per schedule and thereafter no claims and objection will be entertained in any manner whatsoever.

SRI. PAVAN KUMAR SANCHETI
Advocate
M/s. Sancheti & Associates
Having Law Office at #109, First Floor, No.4-1-898, "Oasis Plaza" Tilak Road, Abids, Hyderabad, Telangana State-500001
Mobile: 09247242996/08919902702
Email-id: legalguru.pavan@gmail.com

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR(O/o DISTRICT REGISTRAR OF CHITS) RED HILL-SAT HYDERABAD DISTRICT.
A.B.R. / C.F No: 63 OF 2023.
BETWEEN:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PRIVATE LIMITED., Secundera bad Branch, Rep by it's: GPA/Chief Operating Officer, Mr.B.Mahesh Kumar Singh, S/o. B.Pratap Singh, aged about.64 Years.,
.....DISPUTANT
VERSUS
1. M/s Sri Saawariya Gems & Jewels a Prop Concern Rep by Smt.Varsha Agarwal, W/o,Deepak Agarwal, Occ: Proprietor, O/o, Sri Saawariya Gems & Jewels # 8-2-676/B/14/ABC, Sriram Nagar, Road No:12, Banjara Hills, Hyderabad- 500034. R/o,H.No.8-2-676/B/14/ABC, Sriram Nagar, Road No: 12, Banjara Hills, Hyderabad- 500034.
2. Smt.Varsha Agarwal, W/o,Deepak Agarwal, Major by age, Business, R/o,H.No.8-2-676/B/14, /ABC, Sriram Nagar, Road No: 12, Banjara Hills, Hyderabad- 500034.
3. Mr.Naman Agarwal, S/o, Deepak Agarwal, Major by age, Business, R/o,H.No.8-2-676/B/14/ABC, Sriram Nagar, Road No: 12, Banjara Hills, Hyderabad- 500034.
.....Opponents
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.22,47,127-00 (Twenty Two Lakhs Forty Seven Thousand One Hundred and Twenty Seven only).** and the same is posted to **Date: 30-06-2023.** for your appearance before the office of The Deputy Registrar of Chits/ Arbitrator,/ Dist Registrar Office, D.No.11-5-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500004, at 11.00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATRAR on that day the will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI.
ADVOCATE, (AP/292/1991)
Room.No.15,2nd Floor
Srinath Commercial Complex
S.D.ROAD,SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) RED HILLS AT HYDERABAD DISTRICT.
A.B.R. / C.F No: 64 OF 2023.
BETWEEN:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PRIVATE LIMITED., Secundera bad Branch, Rep by it's: GPA/Chief Operating Officer, Mr.B.Mahesh Kumar Singh, S/o. B.Pratap Singh, aged about.64 Years.,
.....DISPUTANT
VERSUS
1. M/s Sri Saawariya Gems & Jewels a Prop Concern Rep by Smt.Varsha Agarwal, W/o,Deepak Agarwal, Occ: Proprietor, O/o, Sri Saawariya Gems & Jewels # 8-2-676/B/14/ABC, Sriram Nagar, Road No:12, Banjara Hills, Hyderabad- 500034. R/o,H.No.8-2-676/B/14/ABC, Sriram Nagar, Road No: 12, Banjara Hills, Hyderabad- 500034.
2. Smt.Varsha Agarwal, W/o,Deepak Agarwal, Major by age, Business, R/o,H.No.8-2-676/B/14, /ABC, Sriram Nagar, Road No: 12, Banjara Hills, Hyderabad- 500034.
3. Mr.Naman Agarwal, S/o, Deepak Agarwal, Major by age, Business, R/o,H.No.8-2-676/B/14/ABC, Sriram Nagar, Road No: 12, Banjara Hills, Hyderabad- 500034.
.....Opponents
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.22,47,127-00 (Twenty Two Lakhs Forty Seven Thousand One Hundred and Twenty Seven only).** and the same is posted to **Date: 30-06-2023.** for your appearance before the office of The Deputy Registrar of Chits/ Arbitrator,/ Dist Registrar Office, D.No.11-5-338, Near Niloufer Hospital, RED HILLS, HYDERABAD-500004, at 11.00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATRAR on that day the will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI.
ADVOCATE, (AP/292/1991)
Room.No.15,2nd Floor
Srinath Commercial Complex
S.D.ROAD,SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATORRANGA REDDY.DISTRICT; T.S.
DISPUTE.NO: 487 OF 2018.
BETWEEN:
M/s. Shriram Chits Pvt Ltd.,Miyapur Branch,Rep by it's G.P.A. Holder cum Divisional Manager,Mr.B.Bhaskar, S/o,Raghava Reddy, aged about: 45 years.
..... DISPUTANT.
VERSUS
1. Mr.K.Krishna Rao,S/O S.K.Venkateshwara Rao, Aged about 37 years Occ: Police Constable-1140,O/o,8 th Bn Telangana Special Police,B-Company, Kondapur,Hyderabad.R/o.H.NO.A-44,8th BN Qtrs,Kondapur,Ranga Reddy.Dist.
2. Mr.Y.Sunil Kumar, S/o ,Yonathan, Aged about 34 years Occ: Police Constable-280,O/o,8 th Bn Telangana Special Police,D-Company, Kondapur, Hyderabad .R/o HNo.1-33/A,Old Hafeezpet, Miyapur, Ranga Reddy.Dist.
3. Mr.G.Rama Rao, S/O ,G.Venkata Ramana .Aged about 26 years Occ: Police Constable-119,O/o,8 th Bn Telangana Special Police,A-Company, Kondapur,Hyderabad,R/O.H.NO.G-10,8th BN Qtrs, Kondapur,Ranga Reddy.Dist.
.....Opponents
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.1,29,868-00 (One Lakh Twenty Nine thousand Eight hundred and Sixty Eight only)** and the same is posted to **Date: 13-06-2023.** for your appearance before the office of The Deputy Registrar of Chits/Arbitrator,/ Dist Registrar Office, Ranga Reddy. District. Sony Complex, IInd Floor, Narayana College Building, Prashanth Nagar, I.E, Kukatpally, Hyderabad. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATRAR on that day the will be heard and decided exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
SANJAY CHILAKAMARRI.
ADVOCATE, (AP/292/1991)
Room.No.15,2nd Floor
Srinath Commercial Complex
S.D.ROAD,SECUNDERABAD-03.
Mobile.No.9848012870
sanadv@hotmail.com.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S.
DISPUTE.NO: 489 OF 2018.
BETWEEN:
M/s. Shriram Chits Pvt Ltd.,Miyapur Branch,Rep by it's G.P.A. Holder cum Divisional Manager,Mr.B.Bhaskar, S/o,Raghava Reddy, aged about: 45 years.
..... DISPUTANT.
VERSUS
1. Mr.Sabbani Prakash,S/O S.Jangaiah, Aged about 46 years Occ:Business SJ Centring Contractor PAN No. CFRPS2881F IT Payee.R/o.H.NO.22-36 Giri Nagar IDPL Colony Qutbullapur RR.Dist.
2. Mr.M.P.Venkatesh S/o ,P.Yadagiri Aged about 37 years Occ:Conductor ,Grade 2 Staff.No.218386 Unit No.0616 Jeedimetla Depot Hyderabad .R/o HNo.29-33/5,Gandhi Nagar, Quthubullapur,Hyderabad.500037.
3. Mr.R.Srinivas , S/O ,R Lalaiah ,Aged about 40 years Occ:Drive Grade 2 Unit 0616 Staff.No.235403 Jeedimetla Depot Hyderabad,R/O HNO.19-86 Giri Nagar IDPL Colony Qutbullapur Hyderabad 500037.
4. Mr.M.Dayan

ఎల్‌బినగర్ బిఆర్ఎస్‌లో మళ్లీ లొల్లి

సుధీర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్ వర్గీయుల మధ్య తోపులాట

పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన గొడవ

శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మం త్రి కెటిఆర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వాగ్వివాదానికి దిగిన సుధీర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్ వర్గీయులు

వనస్థలిపురం, జూన్ 3 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు తారాస్థాయికి చేరుకుంది. వనస్థలిపురం లోని ప్రశాంత్‌నగర్‌లో మంత్రి కెటిఆర్ ప్రైవేట్ సెక్రటరీ శ్రీనివాస్ కుటుంబం నివాసముంటుంది. ఇటీవల శ్రీనివాస్ తల్లి రాములమ్మ మృతి చెందింది. శని వారం సాయంత్రం ఐటి పురపాలక శాఖ మంత్రి కె.టి.రామారావు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించడానికి ప్రశాంత్‌నగర్‌లోని ఆయన నివాసానికి వచ్చాడు. ఈ సందర్భంగా ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌తో కలిసి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లారు. అదే సమయంలో ఎల్‌బినగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తన అనుచరులతో ప్రశాంత్‌నగర్ చేరుకున్నారు. మంత్రి కెటిఆర్ సుధీర్‌రెడ్డి శ్రీనివాస్ నివాసంలోకి వెళ్లడంతో రామ్మోహన్‌గౌడ్ సైతం శ్రీనివాస్ ఇంట్లోకి వెళ్లడానిక ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రామ్మోహన్‌గౌడ్ రెచ్చిపోయి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు రామ్మోహన్‌గౌడ్‌ను శ్రీనివాస్ ఇంట్లోకి అనుమతించారు. శ్రీనివాస్ కుటుంబా న్ని పరామర్శించిన అనంతరం కెటిఆర్ అక్కడినుండి వెళ్లిపోయారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్ వర్గాల మధ్య గొడవ

శ్రీనివాస్‌కుటుంబాన్ని పరామర్శించి కెటిఆర్ వెళ్లిపోవడంతో ఇరువర్గాల మధ్య గొడవ మొదలైంది.సుధీర్‌రెడ్డిపై రామ్మోహన్‌గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ఎమ్మెల్యే వర్గీయులు రామ్మోహన్‌గౌడ్ వర్గాల మధ్య తోపులాట జరిగింది. రామ్మోహన్‌గౌడ్‌తోపాటు మాజీ కార్పొరేటర్ సామ రంగారెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డిలు సైతం సుధీర్‌రెడ్డిపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో సుధీర్‌రెడ్డి వర్గీయులు గొడవకు దిగారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను అడ్డుకోవడంతో గొడవ సద్దుమణిగింది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో చేరినప్పటినుండి ఇరువర్గాల మధ్య అడపాదడపా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. కాగా శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చినప్పుడు గొడవలు జరగడంపై స్థానికులు అవాక్కయ్యారు.

ఎంవిఎస్ఆర్ కాలనీలో నూతన వాటర్‌లైన్ ప్రారంభం : ఎమ్మెల్యే బలాల

వాటర్‌లైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ ఎంవిఎస్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి పైపులైన్‌ను శనివారం మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డిలు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ సైదాబాద్ డివిజన్‌లో లో ప్రెషర్ సమస్య ఉన్న చోట నేటి అవసరాలకు తగ్గట్లుగా నూతనంగా వాటర్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నా ర. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం. ఏఈ రామకృష్ణ

కుషాయిగూడ, జూన్ 3 ప్రభాతవార్త: 11 కెవి విద్యుత్ లైన్ పనుల కారణంగా ఈనెల 4 ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ ఏఈ రామకృష్ణ తెలిపారు. లెవెన్ కె.వి సాయిబాబా టెంపుల్ ఫీడర్ కుషాయిగూడ ఫీడర్ 33 కెవి కుషాయిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని ఏపీ ఆఏసి కాలనీ రాధిక చౌరస్తానుండి ఈసీఐఎల్‌చౌరస్తావరకు పద్మావతి కాలనీ కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఫేస్ టు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంత రాయానికి ప్రజలు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌తోనే అమర వీరుల కలలు సాకారం

సోనియా, మీరాకుమారిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న శ్రీపాల్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రా భివృద్ధి సాధ్యమవుతుందని చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చంపాపేటలో నిర్వహించినకార్యక్రమంలో సోనియాగాంధీ, లోక్ సభ మాజీస్పీకర్ మీరాకుమారి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తెలంగాణాఉద్యమంలో పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రాంత వాసుల ప్రత్యేక రా ష్ట్ర కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో అధికారం లోకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి జేబులు నింపుకునే పనిలో పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మొగిలిపువ్వు నారాయణ, తోకటి కిరణ్, కారుకొండ శివ, యాదగిరి, శివ, చింటూ, రాజు, శ్రీకాంత్, సుజాత, యాదమ్మ, మాధవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి సెంటర్లలో పిల్లలకు బడిబాట

అంగన్‌వాడి స్కూల్ పిల్లలతో కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, జూన్ 3 ప్రభాతవార్త: నాచారం ఇందిరానగర్ అంగన్‌వాడి సెంటర్ లో పిల్లలకు అక్షరాభ్యాసం, బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పోరేటర్ సాయిజన్ శాంతిశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడు తూ స్కూల్లో నిర్వహించే ప్రీ స్కూల్,ఆటాపాటలతో విద్యను నేర్పించడం ద్వార సామాజిక మేధో వికాసం భాష అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్ వాడి సెంటర్లలో సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు బి.స్వాతి, మాధవి, బాలమణి, రేణుక పిల్లల పేరెంట్స్, బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, ఆదిలక్ష్మి, చంద్రశేఖర్, షేక్ రఫీక్, కట్టబుచ్చన్న గౌడ్, సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమంకోసం సిఎం కెసిఆర్ కృషి : హోంమంత్రి మహమూద్ అలీ

దేవర రాజేశ్వర్‌కు ఉత్తమ పర్చేజర్ అవార్డును అందజేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, చైర్‌పర్సన్ అనితానాయక్ తదితరులు

మలక్‌పేట, జూన్ 3 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ కృషి రైతుల సంక్షేమంకోసం చేస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్, వైస్ ఛైర్మన్ భూమేష్, ఎస్‌జిఎస్ దామో దర్,పాలకవర్గం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు, రైతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఉత్తమ పర్చేసర్‌గా ఎంపికైన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్‌కు హోంమంత్రి అవార్డును అందజేశా రు. అదేవిధంగా మిర్చి, చింతపండు, ఆనియన్ విభాగాలనుండి ఉత్తమ వ్యా పారస్తులుగా ఎంపికైన శ్రీనివాస్, శ్రీ మిత్ర ట్రేడర్స్, దడువై రాఘవేందర్, దడువై ప్రకాష్‌రావు, కృష్ణ, రాచూరి మల్లేషం పలువురు రైతుల కు అవార్డులు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రైతుల అభివృద్ధికోసం రైతు బంధు, రైతు భీమా తదితర పథకాలను సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టారని, అదేవిధంగా ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ సిఎంగా కెసిఆర్ ఉన్నారని అన్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిసిఎటి అధ్యక్షుడు దేవర రాజేశ్వర్, ఉపాధ్యక్షులు చేగూరి వెంకటరమణ, ఆనియన్ ప్రధాన కార్యదర్శి దుగ్గు జగదీష్, వంజరి ప్రవీణ్ కుమార్, అనిల్, వెంకటేష్, డైరెక్టర్లు బట్కిరి విద్యానంద్, మైల రవికాంత్, రాముయాదవ్, నరేష్, లలిత, యాదగిరి, సల్మాన్‌ఖాన్, మాణిక్‌రావు, ఎజాస్, కట్టా మల్లేషం, నాయకులు షఫీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన శివసుధీర్‌శర్మకు సత్కారం

శివసుధీర్‌శర్మను సత్కరిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

ఎల్.బి.నగర్, జూన్ 3 ప్రభాతవార్త : జ్యోతిష్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుండెపుడి శివసుధీర్‌శర్మకు డాక్టరేట్ దక్కింది. ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో అలంకార బ్రహ్మ, జ్యోతిష్య పండితుడైన శివసుధీర్‌శర్మకు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. కొత్తపేట మారుతినగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి వారి దేవాలయంలో ప్రధాన అర్చకునిగా విధులు నిర్వహిస్తున్న శివసుధీర్‌శర్మ ప్రతిభను గుర్తించి ఐఏఓవారు డాక్టరేట్ ప్రధానం చేయడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. శివసుధీర్ శర్మకు అభినందనలు తెలిపుతూ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, మారుతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కే.మల్లేశం, ప్రతినిధులు పిఎస్.రాయుడు, రాజనాల, సుబ్బారెడ్డి, నల్లంకి రవి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో ఉచిత వివాహం

ఎల్.బి.నగర్, జూన్ 3 ప్రభాతవార్త : మా మొగుళ్లపల్లి యువసేన ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో 206వ ఉచిత వివాహం సాంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు. మనిరాజు, రాధికలకు జరిగిన వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త సేవా ఆధ్యాత్మికవేత్త చికోటి ప్రవీణ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి ఉపేందర్ పుల్లూరి, సోమ నరస య్య బంగారు పెస్తె, మట్టెలు, బోజనము అందించారు. ప్రతి పెళ్లికి సహక రించే దాతలు రామిని విజయ్, బస్సా శ్రీనివాస్, సంజీవరావు, సత్యనారా యణ, బొగ్గరపు వెంకటేశం, విజ్ఞాన్, పెద్ది చంద్రమౌళి, తోట రంగయ్య, ఆంజనేయులు, బొడ్ల సత్యనారాయణ, డాక్టర్ ఆనంద్ సహకారంతో యువ సేన సభ్యులు చోలేటి ఆనంద్, రమిని అశోక్, సాయిమనోజ్, కాసుల ఆనంద్ నేతృత్వంలో వివాహాలు జరుగుతున్నాయని సెంట్రల్ సెన్సార్ బోర్డు సబ్యుడు మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్తా తెలిపారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వైభవంగా రైతు దినోత్సవ వేడుకలు

రైతు దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 3 ప్రభాతవార్త: రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ ఆదేశాలమేరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎడ్ల బండిపై ర్యాలీగా విచ్చేసి ఎమ్మెల్యే జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వంద్వారా రైతులు పొందిన రైతుబంధు, రైతు భీమా గురించి వివరించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు గతంలోని ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా, ఏ రాష్ట్రాలలో లేనివిధంగా పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. అనంతరం నలుగురు రైతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున 4 రైతు భీమా కుటుంబాలకు (20లక్షల రూపాయల విలువ చేసిన) ప్రొసీడింగ్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటాచారి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ వంగేటి లక్ష్మా రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సత్తయ్య, ఏఈఏ సత్యనారాయణ, ఎంపీపీలు పీ.కృపేష్, బుర్ర రేఖ, సర్పంచ్లు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ చైర్మ న్లు, డైరెక్టర్లు, రైతు బంధు కోఆర్డినేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ : మంత్రి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, జూన్ 3 ప్రభాతవార్త : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా అవతరిం చిన అనంతరం దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ లోని హుడాకాలనీ అంబేద్కర్‌నగర్లో సుమారు కోటి రూపాయల నిధులతో స్ఫూర్తి మహిళాభవన నిర్మాణం, యుసిడి, రోడ్డు తదితర అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఆయా కాలనీలలో పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ నేను గెలవటం కాదు నన్ను గెలిపించిన ప్రజలు గెలవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, సీనియర్ సిటిజన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ పద్మజ్యోతి, ఉపాధ్యాయులు

సరూర్‌నగర్, జూన్ 3 ప్రభాతవార్త: నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ్యోతి తురాగ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ ఘట్టాలను వివరించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన ప్రగతి, సంక్షేమా న్ని ఆమె తెలియజేశారు. కాగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థు లు ప్రదర్శించిన తెలంగాణకు సంబంధించిన ఉద్యమ గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాతృదేవోభవ ఆశ్రమ సేవలు అభినందనీయం: యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, జూన్ 3 ప్రభాతవార్త: అనాథలకు, అభాగ్యులకు నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ ఆశ్రమం అందిస్తున్న సేవలు అభినందనీయమని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి కొనియాడారు. శనివారం ఆయన ఆశ్రమా న్ని సందర్శించి తన వంతుగా 110 మంది అనాథలు, మతిస్థిమితం లేని వారికి దుస్తులు, సబ్బులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై జీవచ్ఛవంలా తిరిగే మతిస్థిమితం లేని వారిని అక్కున చేర్చుకొని వారికి భోజనం, వసతి అందించడమే కాకుండా వైద్య సహాయం చేయిస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు గట్టు గిబీని అభినందించారు. ఆశ్రమానికి తాము అండగా ఉండి అప్పుడప్పుడు సాయం అందిస్తామని అమరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, రామస్వామి, నున్యా నాయక్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

అంగన్‌వాడి పరివార్ మిలాన్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జూన్ 3 ప్రభాతవార్త : మహిళా శిశుసంక్షేమంకోసం ప్రధాని మోడీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాల ని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి అన్నారు. శాలి వాహనగర్ అంగన్‌వాడికేంద్రంలో నిర్వహించిన అంగన్‌వాడి పరివార్ మిలాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కార్పొరేటర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. కుల, మత, వర్గ భేదం లేకుండా అన్నివర్గాల ప్రజల కోసం మోడీ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. గర్భిణీ, బాలింతల మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ పథకం తీసువచ్చిందని వివరించా రు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లల ఆరోగ్య సంరక్షణకు బాలామృ తం కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలింతలు, చిన్న పిల్లల ఇమ్యూనిటీ వ్యాక్సినేషన్ తప్పని సరిగ్గా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రాధ, గాయత్రీ, రమాదేవి, తులసి, బజీ ముజీబ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాం : ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, జూన్ 3 ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈక్రమంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరి స్తూ ప్రజల ఇబ్బందులను తొలగిస్తున్నామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్‌డివిజన్ పరిధిలోని వీరభద్రకాలనీ, సిద్ధార్థ నగర్, షీర్డీనగర్, ఆనంద్‌నగర్ కాలనీ, హుడాసాయినగర్, ఆటోసాయినగర్‌ల లో 1.38 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎల్.బి.నగర్ నియోజవర్గాన్ని ఇతర ప్రాంతాలకు రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఈక్రమంలో కాలనీల్లో కనీస సదుపాయాలు కల్పించడానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. తాగునీరు, డ్రైనేజీ,రోడ్లు, వీధిదీపాల ఏర్పాటుకు అవసరమైన నిధులను కేటా యిస్తునట్లు తెలిపారు. అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించి సాధ్యమైనం త త్వరగా పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో ఎల్.బి.నగర్‌లో అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్లు పూర్తిచేయడంతో నియోజకవర్గ రూపురేకలు మారి పోయాయన్నారు. నియోజకవర్గ చివరి కాలనీవరకు అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తామన్నా రు. అనంతరం నూతన వార్డు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బస్తీ దవా ఖానాను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నాయకులు వెంకటేష్‌గౌడ్, బోడబిక్షపతి, భాస్కర్‌సాగర్ పాల్గొన్నారు.

మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి కార్పొరేటర్ల సత్కారం



కిరణ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న రాధాధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, జూన్ 3 ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లూరి కిరణ్ కుమార్ రెడ్డిని కార్పొరేటర్లు సత్కరించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవల బిజెపిలో చేరడంతో ఆర్‌కెపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు కార్పొరేటర్లు ఆయన నివాసానికి వెళ్లి కిరణ్ కుమార్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కిరణ్ కుమార్‌రెడ్డి బిజెపిలో చేరడంతో పార్టీ మరింత బలోపేతమవుతుందని కార్పొ రేటర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ధీరజ్‌రెడ్డి, కార్పొరేటర్లు పవన్‌కుమార్, రంగా నరసింహగుప్తా, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం నిరవధిక బంద్ : రేషన్ డీలర్ల జెఎసి

సైదాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: రేషన్ డీలర్ల హక్కుల సాధన కోసం రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఈ నెల 3వ తేదీ శనివారం నుంచి నిరవధిక బంద్‌ను నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వైకుంఠం, నాయకులు కొక్కొండ సూర్యప్రకాష్ గుప్తాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని లేదా క్వింటాలుకు కమీషన్‌ను రూ.70నుంచి రూ.250కు పెంచాలని, వారసత్వం 40 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలకు పెంచాలని, గోదాంల నుంచి రేషన్ బయోమెట్రిక్ ద్వారా సరఫరా చేయాలని, ఆథరైజేషన్ శాశ్వతంగా ఉండేలా హక్కు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో గౌరవ వేతనం కాకుండా 21 డిమాండ్లకు అంగీకారం కుదిరినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క డిమాండ్‌కు సంబంధించిన జిఓ కూడా వెలువడ లేదన్నారు. రేషన్ డీలర్ల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరవధిక బంద్‌కు దిగుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.మల్లికార్జున గౌడ్, ఎన్.రాజశేఖర్ గౌడ్, ఎస్.భద్రయ్య, కె.అమరేందర్‌నాథ్, కె.సంపత్, శివరాం, పవన్, ఎం.ప్రవీణ్, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో రైతులకు ఘన సత్కారం